విశాలాంధ్ర

ఆదివారం 22, అక్టోబర్ 2023

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలులో వెలసిన శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాతా ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రుల ఉత్సవాలలో గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సారె.వెంకట నాయుడుగారు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పలువురు వైసీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

వ్యాధి నిరోధక టీకాల పరిశీలన

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని పద్మజ శనివారం పరిశీలించారు. మండలంలోని వేంపాడు, పసుపుగల్లు గ్రామాలలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆమె నిశితంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. టీకాలు నిలువ ఉంచిన డీప్ ఫ్రిజ్‌ను పరిశీలించి మందుల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో వ్యాధులు సంభవించకుండా సిబ్బంది అప్రమ త్తంగా ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వి జ్యోతి, ఎం జాస్మిన్, సిబ్బంది హెచ్ వి కన్యాకుమారి, సూపర్వైజర్ ప్రభుదాసు, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఫార్మసిస్ట్ కే యుగంధర్, స్టాఫ్ నర్స్ కే మాధవి, బి స్మైలీ, సిహెచ్ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

దరిశి ఏడుకొండలు మాతృ వియోగం పలువురు నివాళులు

విశాలాంధ్ర-పామూరు : మండల జనసేన పార్టీ అధ్యక్షులు దరిశి ఏడుకొండలు మాతృమూర్తి అనారోగ్యంతో స్థానిక అంకాలమ్మ వీధిలోని స్వగృహం నందు మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ బొల్లా నరసింహ రావు చౌదరి శనివారం ప్రార్థివాదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీడీపీ నాయకులు సయ్యద్ అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని

విశాలాంధ్ర-పామూరు : సిమెంటు రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించి నా పూర్తి చేయాలని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని బొట్ల గూడూరు పంచాయతీ కమ్మ వారి పాలెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయ కుడుతో కలిసి హుస్సేన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రె డ్డికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లు లాగా భావించి పార్టీలకు అతీతంగా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు జొన్నలగడ్డ గోవిందయ్య, రవికిరణ్ శర్మ, సచివాలయ కన్వీనర్ షైక్ ఖాదర్ భాష పాల్గొన్నారు.

యాచకులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-సింగరాయకొండ : శానంపూడి గ్రామానికి చెందిన పంతగాని వెంకట వరుణ్ తేజ పుట్టినరోజు సందర్భంగా శనివారం జాతీయ రహదారుల వెంబడి ఉన్న మతి స్థిమితం లేని యాచకులకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలోనే వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సమస్యలను నేపథ్యంలో మతిస్థిమితం లేకుండా జాతీయ రహదారుల వెంట ఉన్న విశ్రాంతి షెల్టర్ లందు జీవితం వెల్లబుచ్చుతున్న యాచకులను శీతాకాలంలో ఆదుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రాంతీయ భాష అర్థం కాక సైగలు రూపంలోనే మన భావాలు అర్థం చేసు కునే యాచకునికి చిన్నారులతో దుప్పట్లు, భోజనం అంద జేస్తున్న సమయంలో ఒక్కసారిగా పిల్లలను కౌగిలించుకొని కన్నీళ్లు పెట్టుకోవడం చాలా బాధ అనిపించింది. తన పిల్లలు, మనవళ్లు గుర్తుకు వచ్చినట్లుందన్నారు. మన ఇంట్లో జరిగే పుట్టిన రోజు వేడుకలు, శుభకార్యాలకు మన పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న మతిస్థిమితం లేని యాచకులను ఎవరికివారుగా సహాయ సహకారాలు అందించాలన్నారు.

'కరణం'కు 'యాదాల' పరామర్శ

కరణం వెంకటేష్‌ను పరామర్శిస్తున్న డాక్టర్ యాదాల అశోక్‌బాబు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కరణం వెంకటేష్ ని ఏపీ ఆరోగ్య శ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు గారు పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, త్వరగా కోలుకో వాలని ఆకాంక్షిం చారు.అనంతరం ఎమ్మెల్యే బలరాం తో మాట్లాడారు.

జిల్లా కబడ్డీ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దారవీడు : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కబడ్డీ కోచింగ్ సెంటర్లను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి దుగ్గెం చెన్నమ్మ అన్నారు. పెద్దారవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా కబడ్డీ కోచింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచి చెన్నమ్మ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పాఠశాల చైర్మన్ గోవిందరెడ్డి పాల్గొని జిల్లా కబడ్డీ కోచింగ్ క్యాంపును ప్రారంభించారు. ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ అండర్ 17 బాలుర విభాగ జిల్లా కబాడీ కోచింగ్ సెంటర్ పెద్దారవీడు జిల్లా పరిషత్ రావడం ఎంతో సంతోషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు వెంకటేశ్వర్‌రెడ్డి (డీలర్)కాసు వెంకటరెడ్డి. వెన్న కాశిరెడ్డి. బత్తుల సాలయ్య. గుండారెడ్డి పోలిరెడ్డి. అల్లు లక్ష్మిరెడ్డి.అల్లు అంకిరెడ్డి.నక్క వెంకటేశ్వర్లు. కబడ్డీ కోచింగ్ నిర్వహికులు పి దామోదర్ రెడ్డి. ఎస్ శ్రీనివాసులు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు
- స్మృతి స్థూపం వద్ద నివాళులు అర్పించిన మంత్రి, ఏంపీ, కలెక్టర్, ఎస్పీ తదితరులు

పోలీసుల సేవలు కొనియాడదగినవి: మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-ఒంగోలు : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమర వీరులకు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.యస్.దినేష్ కుమార్, జిల్లా ఎస్పీమల్లికగర్గ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మరియు పోలీసు అధికారులు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. పేరడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భముగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ పోలీసుల సేవలను కొనియాడారు. ఆపద సమయంలో ప్రజలకు, వారి ఆస్తులకు అండగా నిలిచే పోలీసులే ప్రజలకు నిజమైన స్నేహితులని స్పష్టం చేశారు. దేశ సమగ్రతను, సరిహద్దులను చెరగనీయకుండా తమ రక్తాన్ని ధారపోసి కోట్లాదిమంది కోసం పోలీసులు అమరులవుతున్నారని, వివిధ సందర్భాల్లో వారి ప్రాణత్యాగం ఎంతోమంది ప్రాణాలను కాపాడిందని అన్నారు. కోవిడ్ ఉధృతంగా ఉన్న సమయంలో పోలీసులు ముందు వరుసలో నిలబడి తమ ప్రాణాలను పణంగా పెట్టి కరోనా నియంత్రించుటకు విధులు నిర్వర్తించారని కొనియాడారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో కరోనా సోకి 11 మంది పోలీసులు మరణించడం చాలా దురదృష్ట కరమన్నారు. శాంతి భద్రతలను కాపాడడంలోనూ, అవసర మైన సమయంలో సమాజ సేవ చేయడంలోనూ ముందుం టున్న పోలీసుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చాలా ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల భద్రతకు పెద్దపీత వేస్తూ పోలీస్ శాఖలో 16 వేల మందికి మహిళా పోలీసులుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో నియమించడం ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయ మన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పోలీసు వ్యవస్థలో నూతన మార్పులకు మన ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని ఆయన వివరించారు. దిశా పోలీస్ స్టేషన్లు, దిశ యాప్, దిశ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ల నియామకం ప్రతి జిల్లాలో చేపట్టారని అన్నారు. దిశ యాప్ ద్వారా రాష్ట్రంలో తమకు తోడుగా పోలీసు సోదరుడు ఉన్నాడనే నమ్మకాన్ని అక్కచెల్లె మ్మలకు కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. జిల్లాలో పోలీసులు తమ విధుల నిర్వహణలో పరిపూర్ణతను సాధిస్తూ ఎప్పటి కప్పుడు నేర నియంత్రణ, నేర పరిశోధన, నేర గుర్తింపులో నూతన పద్ధతులు అవలంబిస్తూ వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుంటున్నందుకు ఆయన అభినందనలు తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగానికి స్కాచ్ అవార్డు లభించేలా ముందుండి నడిపిస్తున్న ఎస్పీని ప్రత్యేకంగా అభినం దించారు.

ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత, రక్షణ కొరకు తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ వీరులు మరియు వారి కుటుంబ సభ్యులకు మాగుంట కుటుంబ సభ్యుల ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణలో ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న పోలీసులందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. సమాజంలో పోలీస్ శాఖ ఎంతో ముఖ్యమైందని, పోలీస్ విధులు ఎక్కువగా హర్రీ, వర్రీ, కర్రీ లా ఉంటాయని అందువల్ల వారికి ఎక్కువ వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, అది దృష్టిలో పెట్టుకొని ప్రకాశం జిల్లా పోలీసు వెల్ఫేర్ అసోసియేషన్ కి మాగుంట కుటుంబం తరఫున పది లక్షల రూపాయలు మంజూరు చేయడం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మాగుంట కుటుంబానికి ప్రకాశం జిల్లా పోలీసుశాఖకు ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తు చేశారు. తమ కుటుంబ రక్షణకు ప్రాణాలను అర్పించిన అమరవీరుడు రత్నం కుటుంబంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నామని, మాగుంట సుబ్బరామి రెడ్డి ప్రతి వర్ధంతికి ఆయనను కూడా గుర్తు తెచ్చుకుంటామని తెలిపారు. కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు ఎంతో విలువైనవని, శాంతిభద్ర పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక శక్తులను ఎదుర్కొనుట, అంతర్గత భద్రత కాపాడటం తదితర అంశాల్లో పోలీసులు పాత్ర సాటి లేనిదన్నారు. పోలీస్ శాఖ సాంకేతిక పరంగా అప్డేట్ అవ్వడానికి, సైబర్ నేరాలను సమర్థవంతంగా ఛేదించడానికి అవసరమైన శిక్షను, పరికరాలను ఇవ్వడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఏడుగురు పోలీసులు అమరులయ్యారని, వారి సేవలను మనమంతా మననం చేసుకోవాలని, వారి కుటుంబ సభ్యులకు మనం ఎల్లప్పుడూ అండగా ఉండాలని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ 1959లో అక్టోబర్ 21న 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు భారత్-చైనా సరిహద్దుల్లోని లడక్ ఆక్సాయ్‌చిన్ వద్ద దేశ భద్రతా విధులల్లో ఉండగా భారీ సంఖ్యలో చైనా సైనికులు భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్కసారిగా మన జవాన్‌లపై విరుచుకుపడ్డారని, సంఖ్యాబలం తక్కువగా ఉన్నప్పటికీ భారత జవాన్‌లు ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడి దేశం కోసం అమరులయ్యారని, ఈ ఘటన గుర్తుగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ మనం ప్రతి ఏటా అక్టోబర్ 21ని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలోనే గాక అసాంఘిక శక్తులతో పోరాడుతూ ఈ సంవత్సరం దేశం వ్యాప్తంగా 188 పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారన్నారు. ఇప్పటివరకు **ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు:** గాలను ఎస్పీ కొనియాడారు.ఈ సంవత్సరం జిల్లా పోలీస్ శాఖలో వివిధ అనారోగ్య కారణాల వలన ఆరుగురు చనిపోయారని, దీని దృష్ట్యా ఆరోగ్య సమస్యలు కొంతమందిని ముందుగా గుర్తించి వారికి మాస్టర్ మెడికల్ చెకప్ చేయించా మని, అదేవిధంగా సిబ్బంది సమస్యల దృష్ట్యా ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని, పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల సంకేమమ కొరకు మండల వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేశామని, రిటైర్డ్ సిబ్బంది కొరకు ప్రత్యేకంగా ఒక ఆఫీసును ఏర్పాటు చేశామని, 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రిటైర్డ్ సిబ్బంది ప్రతి సంవత్సరం డిసెంబర్ 28న ఆత్మీయ సన్మాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీసు ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని, వాటిలో భాగంగా, పోలీసులు ఉపయోగించే ఆయుధాలు వాటి యొక్క ఉపయోగాలను గురించి ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్నామని, మెడికల్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించి బహుమతులు అందిస్తామని, పోలీసు విధులు, త్యాగాలు గురించి ప్రజలకు వివరిస్తామని జిల్లా ఎస్పీ తెలియపర్చినారు. జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి బహు మతులు అందజేశారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తముగా ప్రాణాలను కోల్పోయిన 188 మంది పోలీస్ బలగాల సిబ్బంది యొక్క పేర్లులను ఎఎస్‌పి (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు ఈ కార్యక్రమములో చదివి విన్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అమరవీరుల ర్యాలీలో మంత్రి, ఎంపి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీసులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేసినారు.

బాధితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు : అధికార పార్టీ అండదండలతోనే ఒంగోలులో భూ కబ్జాలు చోటు చేసుకుంటున్నా యని, భూకబ్జాల వెనుక ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వైసీపీ నాయకుల హస్తం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ విమర్శించారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్ యల్ మాట్లాడుతూ భూకబ్జాలు, నకిలీ పత్రాలు, స్టాంపుల కుంభకోణంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ధ్వజమెత్తారు. ఈపాటికె పోలీసులు విచారణ చేసి 8 మందిని అరెస్టు చేశారని, మరి కొంతమందిని అరెస్టు చేస్తామని చెప్తున్నప్పటికీ, అధికార పార్టీకి చెందిన 30 మంది చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి నాయకులు వరకు ప్రమేయం ఉందని తెలిపారు. వీరందరిని వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విచారణలో తేలిన విషయాలను బహిర్గతం చేయాలని అన్నారు. వైసీపీ నాయకులను కాపాడుకునేందుకు సీఎం ఓ కార్యాలయం వేదికగా మారిందని ధ్వజమెత్తారు. తమ పార్టీ నాయకులను కాపాడుకునేందుకు ప్రభుత్వం భూ కబ్జాల కుంభకోణం కేవలం ఎమ్మెల్యే బాలినేని, వై వి సుబ్బారెడ్డిల మధ్య అభిప్రాయ భేదాలుగా చిత్రీకరించి ఎందుకు సీఎంఓ కార్యాలయం ప్రయత్నిస్తుందన్నారు. తమ పార్టీ నాయకులు కాపాడుకునేందుకు బాలినేని సిబిడి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇప్పటికే 135 మంది భూకబ్జా బాధితులు, దొంగ పట్టా బాధితులు, నకిలీ స్టాంపు కుంభకోణం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఇంకా ఫిర్యాదు చేయవలసిన వారు చాలామందినే ఉన్నారు అన్నారు. రెవిన్యూ, కలెక్టర్ కార్యాలయం, పోలీసు అధికారుల సహకారం, రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది ప్రమేయం లేకుండా ఇంత పెద్ద కుంభకోణం జరగదని, వెంటనే ఆయా శాఖల అధికారులపై కూడా విచారణ జరిపి అవినీతిమయమైన అధికారులను వెంటనే క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రజాప్రతినిధుల అండదండలతో ఒంగోలు పరిసర ప్రాంతాల్లోనే కాకుండా, మార్కాపురం, కనిగిరి నియోజకవర్గం కూడా భూ కబ్జాలు విచ్చలవిడిగా జరిగాయని, ఈపాటికి సిట్ నివేదికలు అందజేసిందని ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని నిందితులను అరెస్టు చేయటంతో పాటు, బాధితులకు న్యాయం చేయాలన్నారు. పూర్ణ డైరీలోని మొత్తం సమాచారాన్ని ప్రజలు ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీపెయిడ్ ఇన్వెస్ట్ మెంట్ టాస్కల పేరుతో మోసాలు

విశాలాంధ్ర-ఒంగోలు : సైబర్ నేరగాళ్ళు నిరుద్యోగులు, వ్యాపారులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చిన్న చిన్న టాస్క్ లు చేసే పార్ట్ టైమ్/వర్క్ ఫ్రమ్ హెూమ్ జాబ్ అంటూ లింక్ మెసేజ్ పెడతారని, ఆసక్తి కల్గి ఎవరైనా సంప్రదిస్తే వారికి మొదట చిన్న టాస్క్ ఇచ్చి అది పూర్తి చేసిన వెంటనే కొంత అమౌంట్ (రూ.100 నుండి రూ.500) వారి అకౌంట్ కి పంపి నమ్మకం కల్గిస్తారని, ఆ తర్వాత వారిని టెలిగ్రామ్ గ్రూప్ లో యాడ్ చేసి ఆకర్షణీయమైన ప్రీపెయిడ్ టాస్కుల్లో ఇన్వెస్ట్ చేస్తే మంచి లాభాలు వస్తాయని లింకులు పెడతారని, ఆ లింక్ ద్వారా వారి వెబ్ సైట్ లో రిజిస్టర్/సైనప్ చేసుకోవడానికి కొంత ఫీజ్ కట్టించుకుని ప్రీ పెయిడ్ టాస్క్ చేసాక అదనంగా కొంత బోనస్ కలిపి ఇచ్చి వారిని మరింత నమ్మేలా చేసుకుంటారని, ఆ తర్వాత ఒక్కో టాస్క్ లో ఎక్కువ అమౌంట్ కట్టించుకుంటూ భారీ ప్రాఫిట్ ఆన్లైన్ వాలెట్లో చూపిస్తారని, ఇలా ఏడు, ఎనిమిది టాస్క్ ల తరువాత మధ్యలో వదిలేస్తే ఇప్పటివరకు కట్టిన అమౌంట్ రాదని చెప్పి వారిచేత లక్షల్లో ఇన్వెస్ట్ చేయిస్తారని, చివరకు టాస్క్ తప్పుగా చేసారని చెప్పి ఆన్లైన్ ఖాతాలో చూపించిన నగదును మాత్రం విత్ డ్రా చేసుకునే వీలు లేకుండా చేసి మొత్తం అమౌంట్ విత్ డ్రా చేసుకోవాలంటే జీఎస్టీ, ఇతర పన్నులు చెల్లించాలని మోసం చేస్తారని జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ తెలియజేసారు. ఆన్‌లైన్ టాస్క్‌లను పూర్తి చేసే పార్ట్ టైమ్ జాబ్ ద్వారా కొంత అదనపు ఆదాయాన్ని పొందాలనే ఆశతో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును స్కామర్‌లకు కోల్పోతున్నారని జిల్లా ఎస్పీ గారు ఆవేదన వ్యక్తం చేసారు. కాబట్టి ఇలాంటి నకిలీ ఆన్‌లైన్ టాస్క్ లేదా ఇన్వెస్ట్ మెంట్ స్కీం లతో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలియజేసారు. వెంటనే ఆ నెంబర్ ను బ్లాక్ చెయ్యాలన్నారు. ఏ ఇన్వెస్ట్మెంట్ స్కీమ్ అయినా మీకు ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయంటే కచ్చితంగా అది భారీ మోసమని గ్రహించాలని హెచ్చరించారు.

చీటింగ్ చేసిన కలెక్టరేట్ అటెండర్ వెంకటేశ్వర్లు ముఠాని అరెస్ట్ చెయ్యాలి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దారా అంజయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తున్న కలెక్టరేట్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అటెండర్ కోమటి గుంట వెంకటేశ్వర్లు ని అరెస్ట్ చెయ్యాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దార అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశంలో దార అంజయ్య మాట్లా డుతూ స్థానిక సత్యన్నారాయణ పురాని చెందిన షేక్ బాషా ని నిరుద్యోగుని నమ్మించి అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని మూడు లక్షల అరవై వేల రూపాయలు కోమటి గుంట ముఠా కొట్టేసిందాన్నారు. కలెక్టరేట్ లో అటెండర్ గ పని చేస్తున్న కోమటి గుంట వెంకటేశ్వర్లు డిగ్రీ చదివిన షేక్ బాషా కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని 2021 వ సంవత్సరం అక్టోబర్ 16 వ తేదీన విజయవాడ లోని అతిథి హెూటల్ వద్దకు తీసుకొని వెళ్ళాడు. అక్కడ సోమశేఖర్ అను వ్యక్తి 9705555537 మరియు శివ 9573322119మరియు అనిల్ 9032040620 అను వారికి విడతలవారీగా ఫోన్ పే చేయించాడు. తరువాత ఇంకా ఉద్యోగం ఆర్డర్ ఎప్పుడు వస్తాది అని అడిగితే ఒంగోలు లోనే స్వయంగ కోమగుంట వెంకటేశ్వర్లు లక్ష రూపాయలు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పిస్తానని నాలాగే చాలా మంది మోసం చేసాడని కొంత కాలనికి తెలిసింది తరువాత జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని డిపార్ట్మెంట్ వారి లిస్ట్ నాకు ఇచ్చాడు.ఇలా కోమటి గుంట వెంకటేశ్వర్లు తాను నాలుగో తరగతి ఉద్యోగాల సంఘ అధ్యక్షుడిని అని చెప్పుకుంటూ తన కు చాలా మంది జిల్లా కలెక్టర్ లతో జిల్లా అధికారులతో పరిచయాలు ఉన్నాయని నిరుద్యోగులని నమ్మించడమే ఇతని నైజం అని మాల మహానాడు అధ్యక్షులు దార అంజయ్య ఆరోపించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులను ముంచిస్తున్న కోమటి గుంట వెంకటేశ్వర్లు ముఠా పై షేక్ బాషా చేసిన పిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 298/ 2023 ఐపీసీ 420 కేసు ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గత నెల 22 వ తేదీన నమోదు అయ్యింది కానీ ఈ ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసం చేసే మోసగాళ్ల ముఠా ను వన్ టౌన్ పోలీస్ లు ఇంతవరకు అరెస్ట్ చెయ్యలేదన్నారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వ అటెండర్ కోమటి గుంట వెంకటేశ్వర్లు ముఠా ను అరెస్ట్ చెయ్యాలని ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి ని కలిసి పిర్యాదు చెయ్యడం జరిగింది. ఎసై సంపత్ కుమార్ ఈ చీటింగ్ ముఠా అరెస్ట్ పట్ల అలసత్వంగ ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకులు తానికొండ ఆనంద్. కసుకుర్తి ఆగమాన్ రాజు కాకుమాను రవి బాధితులు బాషా ఉన్నారు.

అరటిలో తెగుళ్ల నివారణకు యాజమాన్య పద్ధతులు

రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో

విశాలాంధ్ర-తాళ్లూరు : అరటిలో అన్ని కాలాలలో వచ్చే తెగుళ్ల నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించడం ఉత్తమమైన మార్గమని మండల వ్యవసాయాధికారి బి. ప్రసాదరావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం ఆయన మండలంలోని శివరామపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా అరటి తోటలను పరిశీలించి రైతులకు యాజమాన్య పద్ధతులపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరటిలో ముఖ్యంగా సిగటోకా ఆకు మచ్చ తెగులు వ్యాపిస్తుందని, అక్టోబర్, నవంబర్ నెలల్లో దీని తీవ్రత అధికంగా ఉంటుందని వీటి నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించడం ఉత్తమమైన చర్య అని అన్నారు. తాళ్లూరు మండలంలో 30 ఎకరాల విస్తీర్ణంలో అరటి తోటలు సాగు చేస్తున్నారని వ్యవసాయ శాఖ ద్వారా సూచించిన సూచనలను పాటించి, యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ఉన్నట్లయితే అధిక దిగుబడితో పాటు అధిక లాభాలు పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజశేఖర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రంను ప్రారంభించిన వరికూటి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని తూర్పు పోతుల చెంచయ్య కాలనీలోని టంగుటూరు-4లోని నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంను వైఎస్సార్ సీపీ కొండేపీ నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్ బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ప్రతి విషయాన్ని రైతు భరోసా కేంద్రంను సంప్రదించి అందుకనుగుణంగా అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రఘురామిరెడ్డి, చింతపల్లి హరిబాబు, ఎంపీటీసీ ప్రభు దాసు మరియు మండలములోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ రాజ్ డీఈ రవికుమార్, జేఈ శ్రీహరి, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జి స్వర్ణలత, ఏఈఓస్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రుతి, ప్రభాకర్, జహీర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని పిఆర్ కాలనీ నందు గల సంజీవిని అనాధ వృద్ధాశ్రమం నందు గిద్దలూరు ఎస్సై పందీటి ఇమ్మానుయేల్ తన తల్లిదండ్రులైన పందీటి జోసెఫ్ పాస్టర్, పందీటి మరియమ్మ గార్ల జ్ఞాపకార్థం సంజీవిని అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో పందీటి ప్రదీప్ కుమార్, సంపత్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విజేతలకు బహుమతులు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : విద్యార్థిని విద్యార్థులకు దసరా సెలవులు ఇచ్చినందున గ్రంథాలయంలో చదవడం మాకిష్టం అనే కార్యక్రమం ఈనెల 15వ తేదీ నుండి 21వ తేదీన చివరి రోజున విద్యార్థులకు ఆటల పోటీలు చదివించడం చెప్పించడం ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు చిట్టి వెంకట నరసయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఈ క్రమంలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులకు సెలవు దినాలలో చదివించడం చెప్పించడం వివిధ రకాల పుస్తకాలను పరిచయం చేయటం వంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని వారి సృజనాత్మకతను ప్రదర్శించారని వీటిలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు.

జగనన్న సురక్షతో పేదల జీవితాలకు రక్షణ

కమిషనర్ నారాయణరావు

విశాలాంధ్ర-కనిగిరి : పేద వర్గాలకు వైద్యాన్ని చేరువ చేసి, వారి జీవితాలకు రక్షణ, భరోసా కల్పించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని చేపట్టారని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. పట్టణంలోని 8వ సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరంను ఎంపీపీ ప్రకాశం, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానాఖాలక్, కమిషనర్ నారాయణరావులు ప్రారంభించారు. అనంతరం 13వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద వర్గాలకు వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి మురళీ, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఖాజా, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు రాజ్యలక్ష్మీ, ఎస్‌కే ఆయిషా, ప్రియార్షానంద, చైతన్య, రసూల్‌లు 285 మందికి వైద్య సేవలు అందించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ఈ నెల 23న తేదీన తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు స్పందవ విభాగ సూపరింటెండెంట్ డి.నాగజ్యోతి శనివారం ఒక తెలిపారు. దసరా సందర్భంగా సోమవారాన్ని సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించినందున స్పందన కార్యక్రమం నిర్వహించడం లేదన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని ఒంగోలు రావద్దని ఆమె సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ అమూల్య

విశాలాంధ్ర-కోమరోలు: ప్రకాశం జిల్లా కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ కామూరి అమూల్య గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీపీ అమూల్యగారు అన్నారు. గతంలో వైద్య పరీక్షలు చేసి టోకెన్లు అందించిన వారికి వైద్యులు శనివారం రోజు మరో మారు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలానే ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఆరోగ్యశ్రీ సదుపాయం ఉండే ఆసుపత్రులకు పంపించి వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డిగారు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ.

విశాలాంధ్ర-తర్లుపాడు : శాఖా గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా ఈనెల 15-నుండి 21వరకు గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు చదవడం మాకిష్టం అనే కార్యక్రమం గ్రంథ పాలకుడు పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయంలో రోజు విద్యార్థిని విద్యార్థులకు కథల పుస్తకాలు చదివించడం కథలు చెప్పించడం పాటలు పాడించడం ఆటలు ఆడించడం క్విజ్ పోటీలు పెట్టడం మరియు వ్యాసరచన పోటీలు వకృత్వ పోటీలు మరియు చైర్స్ ఆటలు ఆడించడం డస్టర్ ఆటలు మరియు రన్నింగ్ మొదలగునగు ఆటలు నిర్వహించడం జరిగినది. దీంతో 21 వ తేదీన పైన తెలిపిన పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శనివారం గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు పీవీ సుబ్బారెడ్డి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణకు ప్రతిరోజు సహకరించిన విశ్రాంత ఉపాధ్యాయులు గాదంశెట్టి సుబ్బారావు మరియు ఉపాధ్యాయులు అనింద్రారెడ్డి ఎం ప్రకాష్ జి శ్రీనివాసులు, గ్రామ పెద్దలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-దర్శి : పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివాని సిఐ రామకోటయ్య అన్నారు. శనివారం పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా దర్శి టౌన్‌లో ర్యాలీ నిరవహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి సర్కిల్ సిఐ జె.రామకోటయ్య సర్కిల్ ఎస్సైలు దర్శి టౌన్ ఎస్ఐ డి రామకృష్ణ, తాళ్లూరు ఎస్సై వై వి రమణయ్య, ముండ్లమూరు ఎస్సై యూవి కృష్ణయ్యలు మరియు పదమూడు పోలీస్ స్టేషన్ ల సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొని వారి యొక్క స్మృతికి నివాళులర్పించారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక గ్రంథాలయంలో వారం రోజులపాటు చదవడం-మాకిష్టం కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగిందని గ్రంథ పాలకురాలు యన్.యమ్.ప్రసన్న కుమారి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో దసరా సెలవులు సందర్భంగా ఈనెల 15 నుంచి 21 వరకు విద్యార్థినీ, విద్యార్థులకు చదవడం-మాకిష్టం కార్యక్రమం నిర్వహించి రోజు విద్యార్థిని, విద్యార్థులకు కథల పుస్తకాలు చదివించడం,కథలు చెప్పించడం, పాటలు పాడించడం, ఆటలు ఆడించడం, క్విజ్ పోటీలు, కుర్చీల ఆటలు ఆడించడం, డాన్సింగ్ మొదలగు ఆటలు ఆడించడం జరిగిందన్నారు.

ఏడవ రోజు లలితా దేవి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దసరా దేవి నవరాత్రుల సందర్భంగా మండలంలోని పలు ఆలయాలలో అమ్మవారు వివిధ రూపాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో సంతాన లక్ష్మీదేవి అలంకరణలో, మోట్ల మల్లికార్జున పురం వద్ద ఏడవ రోజు లలితా దేవి రూపంలో అమ్మవారు, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి, ఆలయ పూజారులు, అశ్విని కుమార్, ఆలయ పూజారి కొండవీటి సుదర్శనాచార్యులు, కొండవీటి సాయి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బీదర్ రాంప్రసాద్ శర్మ, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పేదరికం నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ. ఆధ్వర్యంలో ఈ దిశగా అమలు చేస్తున్న పథకాలపై శనివారం డి.ఆర్.డి.ఏ. కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. పి.ఎం. ఎఫ్.ఎం.ఈ., పి.ఎం.ఈ.జి.పి., జగనన్న పాల వెల్లువ, వై.ఎస్.ఆర్.బడుగు వికాసం అమలు, స్త్రీ నిధి రికవరీపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దగా పారిశ్రామికంగా ఉపాధి అవకాశాలు లేని ప్రకాశం జిల్లాలో వ్యవసాయమే ప్రధాన జీవనోపాధిగా ఉందని, ప్రస్తుతం వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో లేనందున గ్రామీణ ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను చూపించాల్సిన బాధ్యత వెలుగు సిబ్బంది పై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు, లభించే రాయితీపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ దిశగా సాధించిన పురోగతిపై డిసెంబరులో మరోసారి సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన పథకాల లక్ష్యంలో కనీసం 70 శాతం సాధించని ప్రాంతాలకు సంబంధించిన వి.ఓ.ఏ., సి.సి., ఏ.పి.ఎం., ఏ.సి. లపై కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయిలో విస్తృత అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిరోజూ నివేదికను తనకు పంపించాలని ఆదేశించారు. ఒంగోలు డెయిరీని పునఃప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ దృష్ట్యా జగనన్న పాలవెల్లువ పథకంలో భాగంగా అమూల్ సంస్థకు పాలు పోసే రైతుల సంఖ్యను తీసుకోవాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అమూలుకు పాలు పోయడం ద్వారా దీర్ఘకాలంలో కలిగే ప్రయోజనాలను పాడి రైతులకు వివరించాలని ఆయన చెప్పారు. సి.సి.లు కచ్చితంగా తమ పని ప్రదేశంలోనే నివాసం ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారితో సత్సంబంధాలు కొనసాగించడమే వెలుగు పథకం స్ఫూర్తి అని చెప్పారు. అందుకు భిన్నంగా ఇతర ప్రాంతాలలో నివసిస్తూ రోజూ విధుల కోసం వస్తున్న వారి వివరాలను సేకరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ., పి.ఎం.ఈ.జి.పి. పథకాలలో ఆశించిన పురోగతి లేకపోవడంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరు చెల్లించని కారణంగా ఆ సంఘంలోని ఇతర సభ్యులకు మరోసారి రుణం పొందే అవకాశం ఆలస్యం కావడం సరికాదన్నారు. ఈ విషయాలను సమర్థంగా పర్యవేక్షించలేని ఏ.పి.ఎం.లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. రవికుమార్ వి.సి.లు, ఏ.పి.ఎం.లు, సి.సి.లు పాల్గొన్నారు.

శ్రీ కామాక్షి అమ్మవారి సేవలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సీఎస్‌పురంలో శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శివాలయం దేవస్థానం చైర్మన్ గ్రంధె హేమసుందరం దంపతులు ఉభయం సందర్భంగా సాయంత్రం పల్లకి సేవలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల సత్యం, గుప్ప పూర్ణ, ఎన్ వెంకట రామయ్య, సీఎస్‌పురం ఉప సర్పంచి పాముల పాటి నరసయ్య, మన్నేపల్లి నవీన్, రాము, సోమిచెట్టి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, నారాయణ, సాయి, ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కలల సహకారమే సచివాలయ వ్యవస్థ

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కలల సహకారమే సచివాలయ వ్యవస్థ అని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కలుజువ్వల పాడు పంచాయతీ పరిధిలో 40 లక్షల వ్యయంతో సచివాలయ భవనాన్ని, 21,80,000 రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, జడ్పిటిసి వెన్న ఇందిరా హనుమ రెడ్డిలు పాల్గొని శనివారం ప్రారంభించారు. అనంతరం కలుజువ్వల పాడు గ్రామపంచాయతీ సర్పంచ్ శిఖామణి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 15 వేల సచివాల యాలను ఏర్పాటుచేసి 1,36,000 మందికి కొత్తగా సచివాల యాలు ఉద్యోగాలను కల్పించాలన్నారు. అంతేకాక నాలుగు లక్షల మంది వాలంటీర్ లను నియమించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజా రంజకంగా పరిపాలిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, మార్కాపురం ఏ వన్ గ్లోబల్ కాలేజీ కరస్పాండెంట్ శంషాబిగ్లు పాల్గొన్నారు. ముందుగా కలుజువ్వలపాడు గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు మంద కొండారెడ్డి, సర్పంచ్ శిఖామణి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి డప్పులు మేళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి కౌన్సిల్ సభ్యులు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్సీపీ పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల సింగిల్ విండో అధ్యక్షుడు కొందరు సత్యానారాయణ రెడ్డి, రాగ సముద్రం సర్పంచ్ టిరమణారెడ్డి, గంట వెంకటరెడ్డి, వై రామిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ, తాసిల్దార్ అబ్దుల్ హమీద్, ఎంపీడీవో ఎస్ నరసింహులు, మండల వ్యవసాయ అధికారి తిరువీధుల వెంకటేశ్వర్లు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మండల స్థాయి వైఎస్ఆర్సిపి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా సజావుగా జరిగేందుకు తర్లపాడు మండల ఎస్సై వేముల సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణారెడ్డి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

టీ కృష్ణ లాంటి సినీ దర్శకులు నేటి సమాజానికి ఎంతో అవసరం

-ఘనంగా టీ కృష్ణ 37వ వర్ధంతి

- పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు పంపిణీ చేసిన సినీ హీరో గోపీచంద్

విశాలాంధ్ర - ఒంగోలు : నేటి సమాజానికి టి కృష్ణ వంటి అభ్యుదయ భావాలు కలిగిన సినీ దర్శకులు ఎంతో అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఒంగోలులోని సివిఎం రీడింగ్ రూమ్ హాలులో టి కృష్ణ వర్ధంతి సభ శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సభకు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర నాయక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముందుగా టి కృష్ణ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ హీరో, టి కృష్ణ తనయుడు టి గోపీచంద్ మాట్లాడుతూ టి కృష్ణ ప్రజల గుండెలలో ఎప్పుడు బతికే ఉంటారని అన్నారు. అనారోగ్యంతో ఉన్న అన్న నల్లూరి తన శిష్యుడు టీ కృష్ణ పై ఉన్న ప్రేమతో గత 37 సంవత్సరాలుగా వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు. టి కృష్ణ ఆశయ సాధన లో భాగంగా ప్రతి ఏడాది 20 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్పులు అందిస్తున్నామన్నారు. అలాగే ఆయన జ్ఞాపకార్థం ఆయన ఏర్పాటుచేసిన టి కృష్ణ మెమోరియల్ స్కూల్ ఇప్పటికీ అత్యద్భుతంగా నడవడం నిర్వాహకుల కృషి నని కొనియాడారు. ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా టీ కృష్ణ వర్ధంతి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు అంటే దానికి కారణం ఆయన దర్శకత్వం వహించిన ఆరు సినిమాలు ఆరు ముత్యాలు కావటమేనన్నారు. ఒక మనిషి నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి క్షణాల వరకు నిలబడటం కష్టతరమైన విషయం అన్నారు. అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారు. అలాంటి వ్యక్తులలో ఒకరే టీ కృష్ణ అన్నారు. దర్శకత్వం వహించింది ఆరు సినిమాలైనా వాటిలో నాకు సినిమాలుకు నంది అవార్డులు వచ్చాయి అన్నారు. జిల్లా జడ్జి రాజా వెంకటాద్రి మాట్లాడుతూ టి కృష్ణ విజనరి కలిగిన దర్శకుడు అన్నారు. 60 సంవత్సరాల తర్వాత సమాజం ఎలా ఉండాలని భావనతోనే రేపటి పౌరులు చిత్రాన్ని దర్శకత్వం వహించారన్నారు. దేశ భవిత యువత చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాగ భైరవ విద్యాపీఠం అధినేత ఆదినారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, ప్రసాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ రాయపాటి ప్రసాద్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, కవయిత్రి సూర్య కుమారి, నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు టీ అరుణ, కళా మిత్రమండలి అధ్యక్షులు అంకమ్మరావు, ఇళయరాజా కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు సంత వేలూరి కోటేశ్వరరావు, క్విజ్ నిర్వహకులు ఇస్మాయిల్, ప్రగతి మెడికల్ అధినేత ఇండ్లమూరి రామయ్య, పిడిసిఎఫ్ బ్యాంక్ చైర్మన్ పోతినేని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ డి సర్దార్, పి వి ఆర్ చౌదరి తదితరులు ప్రసంగించారు. సభా కార్యక్రమం ఆటల పోటీలు, పాటల పోటీల విద్యార్థులకు బహుమతులను గోపీచంద్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే 20 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లను సినీ హీరో గోపీ చంద్ చేతుల మీదుగా అందజేశారు. చందు డాన్స్ అకాడమీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరింప చేశాయి.

పేదల ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-ఒంగోలు : పేదల ఆరోగ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని తెచ్చిందని ఎపి ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారి డాక్టర్ యాదాల అశోక్‌బాబు అన్నారు. ఒంగోలు మండలం చింతాయగారి పాలెంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులో ఏపీ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు పాల్గొని నిరుపేదలైన ధనవంతులతో సమానమైన వైద్యం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి ఉచిత వైద్యం అందిస్తున్నారని,గ్రామ ప్రజలు ఉచిత వైద్యం పొందుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిపి మల్లికార్జునరెడ్డి, సర్పంచి శ్రీనివాసులు, సెక్రటరీ స్వప్న, కార్పొరేట్ డాక్టర్లు డాక్టర్ నరశింహా, డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ నాగేశ్వరరావు,ఏఎన్ఎం,ఆశ వర్కర్లు, వాలంటీర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఊరు అభివృద్ధి చెందాలంటే టీడీపీకి ఓట్లు వేయండి

సానికొమ్ము తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం హాజీపురం ఆగ్రామ పార్టీ అధ్యక్షులు గాయం సుధాకర్ రెడ్డి అధ్యక్షతన మన ఊరు మన ఉగ్ర ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మరియు మండల నాయకులు పాల్గొని హాజీపురం ఎస్సీ కాలనీ నందు ఇంటింటికి తిరుగుతూ పాంప్లెట్ అందజేస్తూ బాబుకు తోడుగా నేను సైతం అంటూ ప్రజలతో మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా చేయటం చేతకాని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన చంద్రబాబు ఎటువంటి ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో బాబును జైలులో పెట్టి జగన్‌రెడ్డి తన శాడిజం చూపిస్తున్నారని జగన్ శాడిజాన్ని అరాచకాలను బాబుతో నేను కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేసి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి,గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య,గంగిరెడ్డి రమేష్ రెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కందుల వెంకట సుబ్బా రెడ్డి, కోటపాటి శేషయ్య, గాయం కృష్ణారెడ్డి, కూడలి రోశయ్య,గోన దానియల్, గాలిమోటు జాన్సన్, షేక్ తిరు పాలు, మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండ పాలెంలో ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు యథేచ్చగా బెల్టు షాపుల వద్ద మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ప్రైవేటు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై సంచార మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఇంకా మండలంలోని గ్రామాల్లో అనధికార బెల్ట్ షాపులు లెక్కకు మించి ఉన్నాయి. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద నుంచి మద్యం సీసాలు కొనుగోలు చేసి వారి వద్ద నిల్వ ఉంచి ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ యర్రగొండపాలెం, త్రిపురాంతకం రోడ్డులో చిన్న హోటల్ ముందు, బడ్డీ బంకుల ముందు, సినిమా హాళ్ల ముందు అధిక రేట్లకు మద్యం విక్రయిస్తున్నారు. ఎర్రగొండ పాలెం ప్రభుత్వ మద్యం షాపులు తెరిసేది ఉదయం 11 గంటలకు అయితే, ప్రైవేటు వ్యక్తులు ఉదయం 6 గంటల నుంచి ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ మద్యం విక్రయిస్తున్నారు. బ్రాండెడ్ మద్యం ప్రభుత్వ దుకాణాల నుంచి ఒక్కొక్క క్వార్టరుకు రూ.10 అదనంగా తీసుకొని ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నారు తప్పా మద్యం ప్రియులకు స్టాక్ లేదని చెబుతున్నారు. బ్రాండెడ్ మద్యానికి అలవాటు పడ్డ మద్యం ప్రియులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర క్వార్టర్‌కు రూ.50 అదన ంగా చెల్లించి కొనుగోలు చేయక తప్పడం లేదు. కొన్ని వీధుల్లో అయితే రోడ్డు పక్కనే షటర్లు వేసిన షాపుల ముందు మద్యం ప్రియులు మద్యం సేవిస్తున్నారు. సెబ్ పోలీసులు ఉన్నా ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఊరి బయట ఉన్న హోటళ్లల్లో అనుమతి లేని బార్ అండ్ రెస్టారెంట్లను తలపిస్తున్నాయి. ఇరుకొండ పాలెం పట్టణంలోని ప్రధాన కూడలిలో ఇంత బహిరంగంగా మద్యం విక్రయిస్తున్నా సెబ్ పోలీసులు, అధికారులు ఇంత మౌనంగా ఉన్నారంటే వారి అంతర్యం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదని అంటున్నారు.

అధ్వానంగా మారిన సుంకేసుల రోడ్డు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని పుచ్చకాయలపల్లి టూ సుంకేసుల వెళ్ళు మూడు, నాలుగు కిలోమీటర్ల రోడ్డు వర్షాలు పడి కంకర రాళ్లు బయటపడి గుంతలుగా ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గత మూడు, నాలుగు సంవత్సరాలనుండి ఇదే పరిస్థితి ఎప్పటికి ఈ పరిస్థితి మారుతుందో అని వేచి చూడాల్సి ఉంది సుంకేసుల, కలనూతల, గుండంచర్ల మూడు గ్రామస్తుల ప్రజలు వాపోతున్నారు. కొత్త వారు ఈ ఊర్లకు రావాలంటే స్లిప్ అయ్యి ఎక్కడ కింద పడతామో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎన్ని సార్లు అధికారులను విన్నవించుకొని మొరపెట్టుకున్న చూసి చూడనట్టుగా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు గతంలో ఉగాదికి సుంకేసుల, పుచ్చకాయపల్లి సర్పంచులు ఇద్దరు కలిసి కొండపై మరమ్మతులు చేయించారు. వెలిగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలు అని పట్టించుకోకుండా వదిలేసినా సుంకేసుల కొండ ప్రాంతం రోడ్డు ఇప్పటికైనా అధికారులు మేల్కొని రోడ్డుకు ఇరువైపులా మరమ్మతులు చేయించాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అడవుల సంరక్షణలో ఉద్యోగులు బాధ్యతాయుతంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్ఆర్ఓ జి శ్రీనివాస్

విశాలాంధ్ర-కనిగిరి : అడవుల సంరక్షణలో ఉద్యోగుల బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి జి శ్రీనివాస్ అన్నారు. శనివారం కనిగిరి అటవీ శాఖ కార్యాలయంలో కనిగిరి అటవీ రేంజ్, బేస్తవారిపేట అటవీ రేంజ్ అధికారులకు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి జి శ్రీనివాస్ మాట్లాడుతూ అటవీ భూములు అన్యక్రాంతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. భూములు ఆక్రమణలకు గురైతే ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అడవుల్లో పచ్చని మొక్కలను పెంచి వన్యప్రాణులని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి రేంజ్ ఆటవి శాఖాధికారి రామిరెడ్డి, డిఆర్ఓ తులసి రాం, పిసిపల్లి డిఆర్ఓ రెడ్యా నాయక్, పామూరు డిఆర్ఓ వెంకట సుబ్బయ్య, బెస్తవారిపేట ఆటవిశాఖ ధికారులతో పాటు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేశారు. స్థానిక డిఇఓ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఎపిటిజి నాయకులు మాట్లాడుతూ అక్టోబర్ నెల జీతం బిల్లు నందు పిఎఫ్ మరియు సిపిఎస్ పరిధిలో ఉంటేనే ట్రెజరీ వారు ఆమోదం తెలుపుతున్నారు కనుక ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఇప్పటివరకు పీఎఫ్ సౌకర్యం లేదు కనుక జిల్లా విద్యాశాఖ అధికారులు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని మరియు ప్రభుత్వంలో విలీనమైన 200 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఏపీజిఎల్ఐ మరియు పిఎఫ్ ను జీతం నుండి కటింగ్ చేయుటకు జిల్లా విద్యాశాఖ అధికారి జడ్పీ సీఈఓ గారికి ప్రొసీడింగ్ ఇవ్వాలని గత మూడు నెలల నుంచి కోరుచున్న నేటికీ ప్రొసీడింగ్ ఇవ్వలేదని విద్యాశాఖ అధికారి ప్రొసీడింగ్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు ప్రభాకర్ రెడ్డి కోరారు.

కనిగిరి తాలూకా బ్రాహ్మణ మహాసభ భూకబ్జాలకు పాల్పడలేదు

- మాజీ అధికార ప్రతినిధి డి.మల్లికార్జునరావు



విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి తాలూకా బ్రాహ్మణ మహాసభ భూ కబ్జాలకు పాల్పడలేదని, స్థలాలు కబ్జా చేసే అవసరం బ్రాహ్మణులకు లేదని కనిగిరి తాలూకా బ్రాహ్మణ మహాసభ మాజీ అధికార ప్రతినిధి ధూళిపాళ్ల మల్లికార్జున రావు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దరువు ప్రాంతంలోని శ్రీ విజయ మార్కండేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో బ్రాహ్మణ సంక్షేమ భవనం ఇటీవల భూమి పూజ చేసి స్థానిక ముస్లింలు వ్యతిరేకించడంతో నిలిచిన నిర్మాణానికి కనిగిరి తాలూకా బ్రాహ్మణ మహాసభకు సంబంధం లేదన్నారు. దేవాలయ భూములు ఏ కులం వారు ఏ మతం వారు ఆక్రమించిన తప్పేనని బ్రాహ్మణులు దేవుడు భూములను కబ్జా చేస్తున్నారన్న ప్రచారాన్ని ఖండించారు.

నకిలీ డాక్యుమెంట్ల పై విచారణను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నకిలీ డాక్యుమెంట్లతో జరిగిన భూఅక్రమాలపై విచారణను మరింత వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు సిట్ అధికారులకు సూచించారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్న తీరు, వివిధ శాఖల సహకారం, సమన్వయంపై శనివారం ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో సిట్ అధికారులతో సమీక్షించారు. దసరా పండుగను పురస్కరించుకుని ఆది, సోమ, మంగళవారాలు సెలవులు వచ్చినప్పటికీ దర్యాప్తు ప్రక్రియకు ఎలాంటి ఆటంకం లేకుండా పోలీసు అధికారులకు సహకరించేలా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపల్ శాఖల నుంచి హిందూయేతర సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి. (క్రైమ్) శ్రీధర్ రావు, ఒంగోలు డి.ఎస్.పి. నారాయణస్వామి రెడ్డి, కనిగిరి డి.ఎస్.పి. రామరాజు, దర్శి డి.ఎస్.పి. అశోక్ వర్ధన్, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ఒంగోలు తహశీల్దార్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహ ఏర్పాటు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వెలుపల మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహ ఏర్పాటు విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అధ్యక్షతన కలెక్టరేట్లో విగ్రహ కమిటీ సమావేశం జరిగింది. హెవీ ట్రాఫిక్ ఐల్యాండ్స్, పార్కులు వంటి ప్రదేశాలలోనే విగ్రహాలు ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు సూచించినట్లు వారు వివరించారు. కాగా, రోశయ్య విగ్రహ ఏర్పాటు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఆర్అండ్‌బి ఎస్.ఈ. కె. దేవానందం, జడ్పీ సి.ఈ.ఓ. జాలి రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, ఎస్.ఈ. కె.సత్యనారాయణ, తహశీల్దార్ మురళి, పాల్గొన్నారు.